అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 20 జూలై 2024 పేజీలు : 04

శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని కలిసిన మంత్రి పయ్యావుల కేశవ్

-మర్యాదపూర్వక భేటిలో అసెంబ్లీ సమావేశాలపై చర్చ

శాసన సభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. విజయవాడలో శుక్రవారం స్పీకర్అయ్యన్న పాత్రుడిని కలిసిన మంత్రి పయ్యావుల కేశవ్ పూల మొక్కను అందజేశారు. త్వరలో అసెంబ్లీ సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో వారి మధ్య చర్చ కొనసాగినట్లు తెలుస్తోంది.

ఎస్పిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఎస్పికి పుష్పగుచ్చం అందిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, జులై 19, ప్రభాతవార్త

ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా 3వ ఎస్పిగా బాధ్యతలు స్వీకరించిన వి.రత్నాను పుట్టపర్తి తొలి మహిళా శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పికి పుష్పగుచ్చం అందించి జిల్లాకు రావడం పట్ల అభినందనలు తెలియజేశారు. అనంతరం కొద్దిసేపు నియోజకవర్గ పరిస్థితులపై వారు ఎస్పితో చర్చించి, పుట్టపర్తి ప్రశాంతతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా పరిరక్షించాలని కోరారు.

తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని జిల్లా బహిష్కరించాలి

- పెద్దారెడ్డి వల్ల నాకు ప్రాణహాని ఉంది - పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే పంచె ఊడదీసి కొడతాను
- తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి - వేడెక్కుతున్న తాడిపత్రి రాజకీయం

మాట్లాడుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కుతోంది. టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం తన ప్రత్యర్థి అయిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై చేసిన ప్రకటన సంచలనంగా మారింది. తనకు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వల్ల ప్రాణహాని ఉందని, పెద్దారెడ్డిని, ఆయన కుమారులను జిల్లా నుంచి బహిష్కరించాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే పంచ ఊడదీసి కొడతానని కూడా ఆయన ఆక్రోశం వ్యక్తం చేశారు. తన ట్రావెల్స్‌పై తనపై పెట్టిన అక్రమ కేసులకు సంబంధించి ఇటీవల కాలంలో డిటిసికి, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందిన లేదని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాడిపత్రిలో శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ముగిసిన తర్వాత జేసి ప్రభాకర్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఈ నెల 24వ తేదిన అనంతపురం వన్‌టౌన్ పోలీస్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా ఉన్న పేర్ని నాని, ఐపిఎస్ అధికారి సీతారామాంజినేయులు, డిటిసిలపై ఫిర్యాదు చేస్తానన్నారు. పోలింగ్ రోజు అల్లర్లలో మేము ఇచ్చిన ఫిర్యాదుపై కేసులు నమోదు చేయలేదని న్యాయం జరిగే వరకు తాను వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లనన్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ మురళీకృష్ణ తమను ఇబ్బందులు పెట్టిన కేసులపై విచారణ జరపాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వైసీపీ ప్రభుత్వంలో ఎన్నికల్లో గెలిచిన ఓడినా ఫ్యాక్షన్ చేస్తా అని గతంలో మాట్లాడారని జేసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. అందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డితో మాకు ప్రాణహాని ఉందన్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డిని అనంతపురం జిల్లా నుంచి, ఏపి నుంచి బహిష్కరించాలన్నారు. పెద్దారెడ్డి జీవితం గన్ మెన్‌లతోనే సాగిందన్నారు. పోలింగ్ రోజు కేతిరెడ్డి పెద్దారెడ్డి తమ పార్టీ నాయకుడు సూర్యముని ఇంటిపై దాడి చేశారన్నారు. తమ మ ఉఖ్య అనుచరుడు రవీందర్‌రెడ్డిపై అనవసరంగా కేసులు బనాయించి జిల్లా నుంచి బహిష్కరించారని ఆయన గుర్తు చేశారు. గతంలో ఐఏఎస్, ఐపిఎస్‌లు ఏపిని సర్వనాశనం చేశారన్నారు. కేతిరెడ్డి పెద్దారెడ్డితోపాటు ఇద్దరు కుమారులను రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే పంచె ఊడదీసి కొడతామని పేర్కొన్నారు.

ఎస్ఎస్ ట్యాంకుల్లోకి యుద్ధప్రాతిపదికన తాగునీటి పంపింగ్ చేపట్టాలి

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌తో మాట్లాడి ఆదేశాలు జారీ చేసిన మంత్రి

ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి తాగునీటి పంపింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. శుక్రవారం మంత్రి విజయవాడ నుంచి జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణివల్ల పూర్తిగా ఎండిపోయాయని దీంతో తాగునీటి విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కలెక్టర్‌కు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి తుంగభద్ర జలాశయానికి శుభప్రదంగా నీటి నిల్వ ఆశించిన స్థాయిలో రావడంతో హెచ్ఎల్‌సీకి తుంగభద్ర జలాలు విడుదలవుతున్న వేళ ఉరవకొండ నియోజకవర్గంలోని నింబగల్లు, విడపనకల్లు, గడేకల్లు, కొనకొండ్ల గ్రామాలవద్ద ఉన్న సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను తుంగభద్ర జలాలలతో నింపే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఆర్‌డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఆ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఓ వైపు ట్యాంకులను నింపుతూనే మరోవైపు నేరుగా ఫిల్టర్ బెడ్లకు నీటిని పంపింగ్ చేసే ప్రత్యామ్నాయ అవకాశాలను వేగవంతంగా చేపట్టాలని మంత్రి పయ్యావుల సూచించారు. దీంతో వాటిపై ఆధారపడిన గ్రామాలకు వెంటనే తాగునీటి సరఫరా కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు తాగునీటి విషయంలో ఇన్నాళ్లు పడిన ఇబ్బందులను పూర్తిగా తీర్చే చర్యలను వేగవంతం చేయాలన్నారు. ఆ దిశగా ఆర్‌డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరుగుతుందని, ట్యాంకులకు, ఫిల్టర్ బెడ్‌లకు నీటి పంపింగ్‌ను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మంత్రి పయ్యావుల కేశవ్‌కు తెలియజేశారు.

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

శాంతి భద్రతల పరిరక్షణకు మా సహకారం ఎప్పుడూ ఉంటుంది

- నూతన ఎస్పీ, డిఐజీలతో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపి అంబికా

డిఐజికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎంపిలు
ఎస్పీకి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఎమ్మెల్యే, ఎంపిలు

అనంతపురం అర్బన్, జులై 19 ప్రభాతవార్త

శాంతి భద్రతల పరిరోణకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని, అనంతపురం అర్బన్ ఎమ్మెలే్య దగ్గుపాటి ప్రసాద్, ఎంపి అంబికా లక్ష్మినారాయణ అన్నారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మురళీతోపాటు అనంతపురం రేంజ్ డిఐజి పిమోపిని వారు కలిశారు. ఎమ్మెల్యే, ఎంపితోపాటు జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, జనసేన నాయకుడు అంకె ఈశ్వరయ్యలు ఇద్దరు అధికారులు మర్యాద పూర్వకంగా బేటి అయ్యారు. ముందుగా వారికి ఎమ్మెల్యే, ఎంపి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్‌తోపాటు జిల్లాలోని పలు అంశాల గురించి చర్చించారు. జిల్లా కేంద్రంలో ఎప్పుడూ ప్రశాంత వాతావరణం ఉండాలని, ఇందుకు మా సమాచారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. తప్పు ఎవరు చేసినా, పార్టీల కతీతంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీంతో పాటు నగరంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌తోపాటు ఇతర వాటి గురించి కొన్ని అంశాలను ఎమ్మెల్యే, దగ్గుపాటి డిఐజి, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మినారాయణ, వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డే వెంకట్, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మినరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయానికి పోటెత్తిన నీరు

- ఇన్‌ఫ్లో 1,08,326 క్యూసెక్కులు - కర్ణాటక ప్రాంత కాలువలకు నీరు విడుదల చేసిన టిబి డ్యాం అధికారులు - రైతుల్లో ఆనంద హేళ

అనంతపురం, జులై 19 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయానికి ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల జలాశయానికి నీరు పోటెత్తింది. శుక్రవారం తుంగభద్ర జలాశయానికి సగటున 1,08,326 క్యూసెక్కుల నీరు వస్తోంది. గత 10 రోజులుగా జలాశయానికి నీరు క్రమంగా పెరుగుతూ వస్తోంది. వర్షాధార పంటలకు అవసరమైన వర్షం రాక ఒకవైపు వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సీజన్‌లో వర్షాధారం కింద పంటలు వేసుకునేందుకు ఒకవైపు అనంతపురం లాంటి జిల్లాలో రైతులు ఇక్కట్లతో ఉన్నారు. వర్షం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో తుంగభద్ర జలాశయం ఎగువ భాగంలో ఉన్న తుంగ, భద్ర నదుల నుంచి భారీ ఎత్తున నీరు టిబి డ్యాంలోకి చేరుతుండటంతో డ్యాం జలమట్టం పెరుగుతూ వస్తోంది. తుంగభద్ర జలాశయం పూర్తి నీటి మట్టం 105 టీఎంసీలు కాగా శుక్రవారం నాటికి 55.972 టీఎంసీల నీరు జలాశయానికి వచ్చి చేరింది. ఈ నేపథ్యంలో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఎల్‌బిఎంసి, రాజోలుబండ డైవర్స్ స్కీంలకు నీటి విడుదలకు డ్యాం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం కర్ణాటకలోని పలు ప్రాంతాలకు వెళ్లే కాలువలకు నీరు విడుదల చేశారు. రాయచూరు, కొప్పల్ ప్రాంతాల ఆయకట్టుకు వెళ్లే తుంగభద్ర ప్రధాన బ్రాంచ్ కెనాల్‌కు 4వేల క్యూసెక్కుల నీటిని టిబి డ్యాం అధికారులు వదిలి లాంఛనంగా నీటి విడుదల ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. అదే విధంగా కర్ణాటక ప్రాంతానికి చెందిన మరో కాలువకు 650 క్యూసెక్కుల చొప్పున, మరో కాలువకు 25 క్యూసెక్కుల చొప్పు టిబి డ్యాం అధికారులు నీటిని విడుదల చేశారు. రైతులు వరినాళ్లు పోసుకునే నీరా నీటిని విడుదల చేసినట్లు తెలుస్తోంది. ఆంధ్రలోని అనంతపురం జిల్లా, కర్ణాటకలోని బళ్లారి జిల్లా రైతుల కోసం హెచ్ఎల్‌సి కెనాల్‌కు ఈ నెల 22వ తేది నుంచి 1300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేయాలని టిబి డ్యాం అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్‌సి ఆయకట్టుకు, మంచి నీటి సదుపాయం కోసం తుంగభద్ర జలాశయం నుంచి నీరు వస్తోంది. తుంగభద్ర జలాశయానికి నీరు పోటెత్తిన నేపథ్యంలో కాలువలకు నీరు వదలడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఇదే సమయంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో జులై నెలలో తక్కువ వర్షపాతం నమోదు కావడంతో వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్నా యి. ఇళ్లల్లో విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచుకున్నప్పటికీ విత్తనం వేసేందుకు వీలుగా వర్షాలు రాకపోవడంతో రైతులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. జూన్ ఆఖరిలో నూ, జులై మొదటి వారంలో విత్తనాలు వేసిన రైతులు కూడా వర్షం కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. కాగా శుక్రవారం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ వినయ్‌కుమార్ సమావేశం ఏర్పాటు చేసి జిల్లాకు భారీ వర్షాలు రానున్నాయని, వర్షాల వల్ల ఎక్కడా ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం విశేషం.తుఫాను ప్రభావం వల్ల అయిన ఉమ్మడి అనంతపురంజిల్లాకు భారీ వర్షాలు వస్తే రైతులు సంతోషం వ్యక్తం చేసే అవకాశం ఉంది. తుఫాను ప్రభావం అనంత రైతులను ఆదుకుంటుందని ఆశిద్దాం.

నీరు విడుదల చేస్తున్న టిబి డ్యాం అధికారులు



నీటితో కిటకిటలాడుతున్న తుంగభద్ర జలాశయం

పరిశ్రమల స్థాపన ద్వారానే జిల్లా అభివృద్ధి

- ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలనుప్రోత్సహించండి - జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, జులై 19, ప్రభాతవార్త ప్రతినిధి:

పరిశ్రమలు స్థాపించడం ద్వారానే జిల్లా సమగ్రఅభివృద్ధి సాధ్యమౌతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ ఎపిఐఐసి, పరిశ్రమల శాఖ, చేనేత జౌళిశాఖతో పాటు పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి జిల్లాలో జరుగుతున్న ప్రగతి, అభివృద్ధి పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమల స్థాపలో ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని, భూ సేకరణ, సమస్యలు, ఖాళీ ప్లాట్ల వివరాలు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలోని పర్యటక ప్రదేశాలు అన్ని విధాల తీర్చిదిద్దాలని, జిల్లాలో 22 పర్యాటక శాఖకు సంబంధించి ఆస్తులు 14 ప్రాంతాలలో ఉన్నాయని, ఇందులో 11 ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలియజేశారు. పర్యాటక అభివృద్ధితో పాటు, ఆదాయ మార్గాలపై తగు దృష్టి సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేనేత శాఖకు సంబంధించి ముద్ర రుణాలు, క్లస్టర్ పథకం, చేనేత పెన్షన్లు, సమగ్రశిక్ష, జాకార్డ్ వీవింగ్ శిక్షణ, రాయితీలు, ఉత్పత్తులు, మారె్కటింగ్, ఆప్కో ప్రోత్సాహకాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖ పనితీరు మెరుగుపరుచుకొని చిత్తశుద్ధితో పథకాలు అమలు జరగాలని, అభివృద్ధికి సంబంధించిన నివేదికలను తనకు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎపిఐఐసి జోనల్‌మేనేజర్ సోనీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్‌బాషా, చేనేత జౌళిశాఖ అధికారిరమేష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ పాల్గొన్నారు.

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

దోమలు బాబోయ్ దోమలంటూ బెంబేలెత్తుతున్న ప్రజలు

- చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ముందుకెళ్ళకుండా కంపుకొడుతున్న పెద్దకాలువ
- పలుచోట్ల లోపించిన పారిశుద్ధ్యం.. డ్రైనేజీ కాలువల అస్థవ్యస్థం
- జిల్లా కేంద్రాల్లో అధికారుల నివాసాలు.. ఇక్కడకు వచ్చినా కార్యాలయాలకే పరిమితం.. నివారణ చర్యలు శూన్యం..

పామిడి, జులై 19 ప్రభాతవార్త

అటు పట్టణం ఇటు గ్రామాలు ఎక్కడచూసినా దోమల బెడద అధికమైంది. రోజురోజుకు పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ కాలువలు అస్థవ్యస్థంగా తయారవ్వటం దోమలకు నిలయంగా మారుతున్నాయి. పట్టణంలోని పెద్దకాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ముందుకెళ్ళకుండా స్తంభించిపోవటంతో కంపుకొడుతోంది. దోమలు విజృంభిస్తుండటం కారణంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు రోగాల బారిన పడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పామిడి గ్రామపంచాయతీలో ఎక్కడచూసినా పారిశుద్ధ్యం లోపించి డ్రైనేజీ కాలువలు అస్థవ్యస్థంగా తయారవ్వగా దోమల విజృంభిస్తుండటంతో ఇంటా బయట కూర్చొని మాట్లాడలేని పరిస్థితులో దోమలు బాబోయ్ దోమలు అంటూ బెంబేలెత్తుతున్నారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీరు ముందుకెళ్ళకుండా స్తంభించిపోవటం కారణంగా తీవ్రధుర్వందం వెదజలుతుండటం ద్వార కనీసం బోజనం చేయటానికి మనసు రావటం లేదని ప్రజలకు సౌకర్యాలను కల్పిస్తాం అభివృద్ధికి పాటుపడుతామని చెబుతున్న అధికారయంత్రాంగం ఇటువైపు కన్నెత్తి చూడకపోవటంలో ఆంతర్య మేమిటో అంతుపట్టని విధంగా తయారైందని మండిపడుతున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. అనేక గ్రామాల్లో రోగాలు బారిన పడుతున్న ప్రజలు సతమతమవుతుంగా ఆరోగ్య సేవలను అందించాల్సిన ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉండకపోవటం ద్వార పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ వైద్యసేవలు పొందుతుండటంతో ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిటలాడు తున్నాయన్నది పలువురి వాధన. గ్రామాల్లో పలు చోట్ల డ్రైనేజీలు లేకపోవ డం, మురుగు నీరంతా రోడ్లపైన పొర్లుతుండటం దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దోమలను నివారించాలని అదికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినా పట్టించుకోవడంలేదని ప్రజలు అధికారుల తీరుపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. లోపించిన పారిశుద్ధ్యం అస్థవ్యస్థంగా మారిన డ్రైనేజీ కాలువల నుండి తీవ్రధుర్వందం వెదజలుతుండటం, దోమల విజృంభి స్తుండటంతో జ్వరాలు, ఒళ్ళు కీళ్ళనొప్పు లతో అల్లాడుతున్నామని తమ పిల్లలకు చికున్‌గున్యా, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా ఇతరత్ర ప్రాణాంతకమైన వ్యాదులు సంబవించే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొమల బెడద అధికమై గుడ్‌నైట్ లిక్విడ్, మస్కిటో కాయిల్స్‌తో ప్రజలు తాత్కాలిక ఉపశమనం పొందుతుండగా నిరుపేద ప్రజలు వాటిని కొనుగోలు చేసుకునే స్థోమత లేకపోవడంతో దోమలు కుడుతున్నా అలాగే నిద్రిస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం పారిశుద్ధ్యం మెరుగునకు రూ.లక్షలను వెచ్చిస్తున్నా అధికారులు మాత్రం నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఇదివరకూ అధికారులు వేకువజాము నుండే పారిశుద్ధ్య సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పలుచోట్ల పారిశుద్ధ్యం, డ్రైనేజీ నివారణ చర్యలను పర్యవేక్షించే వారని ప్రస్తుత తరుణంలో విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలో కాకుండా జిల్లా కేంద్రాల్లో నివాసముంటూ ఉదయం 11 గంటలకు తరువాత విధులకు హాజరవుతుండటం అందునా కార్యాలయాలకే పరిమితమై ప్రాంతాలను పర్యటించకపోవటం కారణంగా పారిశుద్ధ్య సిబ్బంది ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా తయారై పారిశుద్ధ్య, డ్రైనేజీ వ్యవస్థ మరింత అధ్వాన్నంగా మారుపోతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇటు పట్టణం అటు గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని డ్రైనేజీ కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ మురుగునీటి గుంటలపై వేస్టుఆయిల్, ఆయిలబాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయిస్తూ దోమలను నివాణకు ఫాగింగ్ చేపడుతూ ప్రజారోగ్యాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనావుంది.

చెత్తాచెదారం పేరుకుపోయి మురుగునీరు ముందుకెళ్ళకుండా కంపుకొడుతున్న పెద్దకాలువ ఇదే.

జిల్లా కలెక్టర్ ఆదేశం - ఐసిడిఎస్‌లో తక్షణ అమలు

- లైంగిక వేధింపుల నిరోధానికి చర్యలు - ఐసిడిఎస్ కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు
- లాంఛనంగా ప్రారంభించిన పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి

ఫిర్యాదుల బాక్సును ఏర్పాటు చేసిన దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, జూలై 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ప్రభుత్వకార్యాలయాలు, పనిచేసే ప్రదేశాల్లో మహిళా ఉద్యోగులు, కార్మికులను లైంగిక వేధింపుల నుండి కాపాడాలని సంకల్పించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థలు, పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు.

ఐసిడిఎస్ పిడి శ్రీదేవి చొరవ :

జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు ఐసిడిఎస్ పిడి డాక్టర్ బిఎన్ శ్రీదేవి తక్షణం అమలుచేశారు. తమశాఖ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన లైంగికవేధింపుల నిరోధానికి సంబంధించిన ఫిర్యాదుల బాక్స్‌ను పిడి శ్రీదేవి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ కార్యాలయంలో గానీ, ప్రాజెక్ట్ కార్యాలయం, అంగన్‌వాడి కేంద్రాల్లో లైంగిక వేధింపులకు గురయ్యే వారు తమ ఫిర్యాదులు రాసి ఇక్కడి బాక్స్‌లో వేయాలని కోరారు. అవసరమైతే బాధితుల వివరాలు గోప్యంగా వుంచుతామన్నారు. లైంగిక వేధింపులకు గురిచేసే ఉద్యోగులు, కార్మికులపై చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. నివేదికలు కలెక్టర్, ఎస్‌పికి సమర్పిస్తామన్నారు. బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని పిడి కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబానూరుద్దీన్, ఐసిడిఎస్ డిసిపిఒ మంజునాథ్, డివిసి విభాగం సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, అవుట్‌రీచ్ వర్కర్ వాల్మీకి రమాదేవి, డివిసి విభాగం గీత, చైల్డ్‌లైన్ సుహాసిని, పాల్గొన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

- రెవెన్యూ డివిజనల్ అధికారి డా.రాణి సుస్మిత

మాట్లాడుతున్న రెవెన్యూ డివిజనల్ అధికారి డా.రాణి సుస్మిత

కళ్యాణదుర్గం టౌన్, జులై 19 ప్రభాతవార్త

భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి డా.రాణి సుస్మిత ఆదేశించారు. శుక్రవారం కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ కార్యాలయం నుంచి వరదలు, భారీ వర్షాల విపత్తు నిర్వహణపై వివిధ శాఖ మండల అధికారులు, తహశీల్దార్‌లు మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపిడిఓ అధికారులతో రెవెన్యూ డివిజనల్ అధికారి వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో డివిజన్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్‌లోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా శజథిలావస్తలో ఉన్న భవనాలను, పాఠశాలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ర్పఆంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి వారిని గుర్తించి విధంగా ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా కావాల్సిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దారులు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రానున్న భయంకరమైన గాలి వర్షము నుండి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- తహాసీల్దార్ ఇంద్రారాణి

కణేకల్లు, జూలై 19 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న తహాసీల్దార్ ఇంద్రా రాణి

27వ తేదీ వరకు గాలులు అధిక వర్షపాతం నమోదు అవుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహాసీల్దార్ ఇందిరారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. కణేకల్లు తహాసీల్దార్ కార్యాలయం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందిని, అధికారులను అప్రమత్తంగా ఉండాలని తహాసీల్దార్ ఇంద్రారాణి తెలిపారు. ఈ సమావేశంలో తహాసీల్దార్ ఇంద్రరాణి మరియు ఎంపిడిఓ గూడెన్నలు మాట్లాడుతూ శుక్రవారం నుండి మొదలు కొని భయంకరమైన ఈదురుగాలులు, వర్షాలు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విపత్తుల సంభవిస్తే అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వారి పాడిపంటలు నుండి మరియు ఇంకా పాత ఇల్లు గుడిసెలు, పాఠశాలలు, గొర్రెలు, పశువులకు ఎలాంటి పంటలకు కూడా నష్టం జరగకుండా ఉండేందుకు అన్ని గ్రామాల్లోను దండోరా వేయించి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అలాగే చెరువులకు, కాలువలకు గండి పడిన వెంటనే అధికారులకు తెలపాలని అన్నారు. సెలవుల పైన వెళ్లిన్న ప్రభుత్వ అధికారులు వెంటనే వారి వారి విధులకు హాజరుకావాలని తహాసీల్దార్ ఇంద్రరాణి ఆదేశాలను జారీ చేశారు. ఎక్కడైనా ప్రమాదం ఎటువంటి సంఘటనలు జరిగినా వెంటనే మీ దగ్గరలో ఉన్న అధికారులకు తెలియజేయాలని తెలిపారు. ఈ భారీ గాలి వర్షాల కారణంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అందరూ అప్రమత్తంగా ఉండాలని తహాసీల్దార్, ఎంపిడిఓ తెలిపారు. ఈ గాలి వర్షాలు కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడుతున్న ప్రజలు వెంటనే అధికారులకు తెలియజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందికి ఈ గాలివాన విపత్తు సంభవిస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి పోవద్దు....డిఎస్పీ

రాయదుర్గం, జూలై 19 ప్రభాతవార్త:

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీనివాసులు

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని కళ్యాణదుర్గం డిఎస్పీ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాల మత్తుపదార్థాల వల్ల కలిగే అనార్థలపై ప్రిన్సిపాల్ వీరేష్ అధ్యక్షతన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. చెడు వసనాల దరిదాపుల్లోకి రాకుండా చూసుకోవాలన్నారు. క్రమశిక్షణ కలిగి ఉండి జీవితాలను ఉన్నత లక్షాలకు ఎదిగేందుకు ఆలోచించాలన్నారు. వాటి సాధన కోసం కష్టపడి చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. విద్యార్థులకు మంచి ఆలోచనలు రావాలని, తల్లితండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన తెలిపారు. ప్రపంచంలో పెరిగి రావాలని కోరుకునే వ్యక్తులు తల్లిదండ్రులు, గురువులన్నారు. తల్లిదండ్రులకంటే గురువుల పట్ల విద్యార్థులు ప్రేమాభిమానాలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సమక్షంలో పుష్పవతి వివాహం..

డి.హీరేహాళ్, జూలై 19 ప్రభాతవార్త:

పెళ్లి చేసుకున్న మంజునాథ, పుష్పవతిలు..

మండల పరిధిలోని ఎం.హనుమాపురం గ్రామానికి చెందిన పుష్పవతిని ప్రేమ పేరుతో గర్భవతిని చేసి పారిపోయిన మంజునాథను తీసుకువచ్చి వీరి ఇరువురికి ఎస్సై గురుప్రసాద్ రెడ్డి శుక్రవారం వివాహం జరిపించారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఎం.హనుమాపురం గ్రామానికి చెందిన పుష్పవతిని మంజునాథ అనే యువకుడు ప్రేమ పేరుతో నమ్మించి తల్లిని చేయడంతో ఆ యువతి రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడ శిశువుకు జన్మనిచిందని, ఈ విషయం తెలుసుకుని మంజునాథను వెతికి తీసుకువచ్చి పుష్పవతితో గ్రామ పెద్దల సమక్షంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండపంలో వివాహం జరిపించినట్లు ఆయన తెలిపారు. దీంతో పుష్పవతి కుటుంబ సభ్యులు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నిజాన్ని నిగ్గు తేల్చండి..

పత్రికలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కాపు..

రాయదుర్గం, జూలై 19 ప్రభాతవార్త:

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కాపు....

ఓబుళాపురం మైనింగ్ కంపెణీలో గత ఐదు సంవత్సరాల్లో సిబిఐ సీజ్ చేసిన మెటీరియల్‌ను దొంగతనంగా ఎత్తుకు పోయారని ఆ ప్రక్కన ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని ఆపినారని నాలుగు మీడియా చానల్స్‌లో కథనాలు వెల్లువడాయని, ముఖ్యమైన దినపత్రికలో కూడా వార్త ప్రచురితమైందని నిజాన్ని నిగ్గు తేల్చాలని, పత్రికలపై మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆగ్రహావ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబిఐ ఇంతకు మెటిరియల్ సీజ్ చేసిందా..? చేసి ఉంటే ఎక్కడ పెట్టారు..? ఆది ఈరోజు ఉందా లేదా..? నిజంగా దొంగతనం అయిందా.. లేక ఎవరు దొంగతనం చేశారు. చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ఉక్కు ఫ్యాక్టరీలకు అమ్మినారా వారు అధికారికంగా కొన్నదెంత, దొంగతనంగా కొన్నది ఎంతా, వారు కట్టిన ట్యాకు ఏమిటి అన్న పూర్తి విషయాలను కూడా దర్యాప్తు చేసి దానిని నిగ్గు తేల్చాలని మీడియా కథనాల లిక్కులు, ఆ పేపర్‌తో పాటు సిబిఐ డైరెక్టర్‌కు శుక్రవారం లేఖ రాయడం జరిగిందన్నారు. ఏమాత్రం అక్రమాలు జరిగి ఉంటే అది ఎవరైనా కానీ దలుకోకుండా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిబిఐని కూడా అవమాన పరిచే విధంగా కూడా రాశారని దానిపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సీబిఐ సీజ్‌చేసిన మెటిరియల్ దొంగతనం కాలేదు, చట్ట వ్యతిరేకంగా చర్యలు జరగలేదు అంటే ఆ దుర్మార్గమైన కథనాలను ప్రచురించిన మీడియా చానాల్స్‌పై దానికి సంబందించిన విలేఖర్లపై సిబిఐ వారు వారిని పిలిపించి సాక్షాదారాలను విచారించి వారు తప్పుచేసి ఉంటే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని సిబిఐని విన్నవించామన్నారు. అక్కడ గతంలో కూడా దొంగతనాలు అయినట్లు కథనాలు ప్రచారం చేసి, వందల మంది నాయకులు అక్కడ మెటీరియల్‌ను దొంగతనంగా అమ్ముకోవడానికి ప్లాన్లు వేస్తున్నారేమో అని ఆప్రాంత ప్రజలు నాతో చెప్పారన్నారు. మేము తప్పుచేసి ఉంటే ఏదైనా శిక్షకైనా సిద్ధమని సిబిఐ డైరెక్టర్‌కు తెలియజేశామన్నారు. రాబోవు రోజుల్లో విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి మైనింగ్‌లో ఏమైనా జరిగి ఉంటే నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రిని కూడా కోరుతామన్నారు. కావున లేనిపోని ఆరోపణలు చేస్తే చూస్తు ఊరుకునేది లేదని, మీడియా అయినంత మాత్రాన, నేను ఎక్కడో ఉన్న మా గురించి చెడు కథనాలు రాస్తే ఊరుకునేది లేదన్నారు. నేను తప్పు చేయకపోయినా నాపై మీడియా కథనాలు వస్తున్నాయని, కావున ఏదిఏమైనా కూడా విచారణచేసి చర్యలు తీసుకోవాలని, స్టీల్ ఫ్యాక్టరీల పై సిబిఐ విచారణచేసి వారు ఎన్ని తప్పులు చేశారో బయటికి లాగాలని, లేదా మీడియా విలేఖర్లు తప్పుడు కథనాలు వ్రాసివుంటే వారిపై నైనా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెంకాలయ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిపిఐ నాయకుడు కామ్రేడ్ లక్ష్మన్న మృతి

కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త

కామ్రేడ్ లక్ష్మన్న

విశ్రాంత ఉపాధ్యాయుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు పి.లక్ష్మన్న(92) మరణించడం సిపిఐ పార్టీకి తీరని లోటని, అయన ఆశయాలను కొనసాగిస్తూ అయన మరణం పట్ల సిపిఐ సంతాపాన్ని, సానుబూతిని ప్రకటించింది. లక్ష్మన్న మరణం పట్ల రాష్ట్ర సిపిఐ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జాఫర్,.జిల్లా కార్యవర్గ సభ్యుడు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్, ఓంకార్ యాదవ్ తదితరులు ప్రగాఢ సానుబూతిని, సంతాపాన్ని ప్రకటించారు.

ఎల్లోటి గ్రామంలో గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం, జూలై 19 ప్రభాతవార్త

సర్వధర్మ ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీ అన్వరానందబాబా

సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ మమతమ్మ అమ్మవారు

వైనరాం సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ సద్గురు మమతమ్మ అమ్మవారి అధ్వర్యంలో ఈనెల 21వ తేది సాయంత్రం శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఎల్లోటి గ్రామంలోని శ్రీ పాతలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అదివారం సాయంత్రం పీఠాధిపతులు శ్రీ మమతమ్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఊరేగింపు, అనంతరం గురుపౌర్ణిమ నిర్వహణ ప్రాంగణంలో పీఠాధిపతులుచే గురుపూజామందిరంలో పూజ అనంతరం ,జ్యోతిప్రజ్వలన చేసి గురుపౌర్ణమి వేడుకల ప్రారంభోత్సవం, అనంతరం గురుభజన,,అనంతరం గురుపౌర్ణమి విశిష్టతపై ప్రసంగం,అనంతరం పరమ పవిత్రమైన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంధ్ర,కర్నాటక ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కోసం భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ప్రజలకు సేవలు చేయడమే లయన్ క్లబ్ లక్ష్యం

ధర్మవరం రూరల్, జులై 19 ప్రభాతవార్త



నూతన కార్యవర్గం సభ్యులు

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యమని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సి.రమేష్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవపురంలో లయన్స్ కంటి ఆసుపత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. లయన్స్ క్లబ్‌లో క్యాడర్ వైజ్‌గా ఉన్న వారికి చేయవలసిన పనులు, లక్ష్యాలు, తదితర వాటిని వారు వివరించారు. అనంతరం నూతన కమిటీ వారిచే ప్రమాణ స్వీకారోత్సవాలను గవర్నర్ రమేష్‌నాథ్‌రెడ్డి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు లయన్స్ క్లబ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును మరింత విస్తరింప చేసి బాధ్యత నూతన కార్యవర్గ కమిటీపై ఆధారపడి ఉందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆపరేషన్ల శిభిరాలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేయడం జరుగుతోందని, లయన్స్ కల్బ్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో పేద ప్రజలకు ఉచితంగా ఆపరేషన్లు, ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో కొన్ని సంవత్సరాలుగా ఈ లయన్స్ క్లబ్‌ను వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి, ఎంతో శ్రద్ధతో, ఆకుంఠిత దీక్షతో పట్టువదలని విక్రమార్కుడిలా నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ, ఆ కమిటీల ద్వారా ప్రజలకు వివిధ సేవలు చేస్తూ, క్లబ్‌లో చేరిన వారందరికీ మంచి గుర్తింపు తెచ్చేలా అహర్నిశలు కృషి చేస్తూ, క్లబ్ ఆదర్శమూర్తి కావడం జరిగిందన్నారు. అనంతరం మాజీ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన రమేష్‌నాథ్ రెడ్డిని, కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామిలను ఘనంగా సత్కరించారు. నూతన కార్యవర్గ కమిటీలో అధ్యక్షులుగా వేణుగోపాలాచార్యులు కార్యదర్శిగా ఆకులేటి రమేష్‌బాబు, కోశాధికారిగా ఉలవల నాగేంద్ర మెంబర్షిప్ చైర్మన్‌ఆ వెంకటేషికుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్‌గా జి.రాధాకృష్ణ ఎంపిక కావడం పట్ల వారు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. తదుపరి నతన కమిటీ వారిని లయన్స్ క్లబ్ వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పళ్లెం వేణుగోపాల్, మేటి కల కుళ్లాయప్ప, గోసే రాధాకృష్ణ, ఉట్టి శివ ప్రసాద్, సాగా సురేష్, ముక్తాపురం కృష్ణ, గూడూరు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన

లేపాక్షి, జూలై 19 ప్రభాతవార్త

మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారులు మరుగుదొడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. గతంలో తాత్కాలిక మరుగుదొడ్లను సచివాలయానికి సమీపంలో నిర్మించడం జరిగింది. అయితే ఆ మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటిని తొలగించి నూతనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని వారు పరిశీలించారు. మండల కేంద్రమైన లేపాక్షి బస్టాండ్‌లో ప్రయాణీకులకు అవసరమైన మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని పలువురు టిడిపి మండల కన్వీనర్ జయప్ప దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే బాలయ్య దృష్టికి తీసుకెళ్లగా మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అనంద్‌కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, మంజునాథ్, గోవిందు, రవి, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, యుఆర్‌డి శివన్న, పాల్గొన్నారు.

గర్భవతులకు అన్నదానం

లేపాక్షి, జూలై 19 ప్రభాతవార్త

గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యపరీక్షలకు హాజరైన గర్భవతులు, బాలింతలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతలకు అందచేస్తున్న శాశ్వత పౌష్టికాహారాన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో గర్భవతులకు పరీక్షల అనంతరం ఆయన పౌష్టికాహారాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, రామానందన్ మిత్రులు, సభ్యులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి

- ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

దివ్యాంగులకు విద్యా సామాగ్రిని ఉచితంగా అందజేస్తున్న ఆర్డిఓ

ధర్మవరం రూరల్, జులై 19 ప్రభాతవార్త

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సీకే పురంలో గల భవిత సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముత్యాలమ్మదేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ట్రస్ట్‌చైర్మన్ నాయని గారి నర్సింహారెడ్డి, కార్యదర్శి నాయిని గారి మురళీమోహన్‌రెడ్డి భవిత పాఠశాలలోని దివ్యాంగులకు విద్యా సామాగ్రిని ఉచితంగా ఆర్డిఓ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ.. దివ్యాంగుల విద్యార్థులకు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఇటువంటి సేవలు చేయడం నిజంగా గర్వించ దగ్గ విషయమని, ఈ సేవలు దైవ సేవతో సమానమని తెలిపారు. ప్రతి మనిషి నేటి సమాజంలో పోటాపోటీగా ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నారని, అటువంటి వారు కూడా ఇటువంటి దివ్యాంగులకు ఏదో ఒక రూపేనా సహాయ కార్యక్రమాలు అందించినప్పుడే మానవతా విలువలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం భవిత పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, మల్లికార్జున, ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హరి, బాలకృష్ణ, నాగేంద్ర, మురళీ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి మహోత్సవ వేడుకలు విజయవంతం చేయండి

- భక్తాదులకు బాబా కమిటీ సభ్యులు సూచన

ధర్మవరం రూరల్, జులై 19 ప్రభాతవార్త

పట్టణంలోని సాయినగర్‌లో వెలసిన శ్రీ షిర్డి సాయిబాబా దేవాలయంలో ఈ నెల 21వ తేదిన గురు పౌర్ణమి మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు శ్రీషిర్డిసాయిబాబా సేవా సమితీ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 21, 22 రెండురోజులపాటు ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రత్యేక ఆహ్వానితులుగా పరిటాల శ్రీరామ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 21వ తేది ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలతోపాటు కాకడ హారతి, అభిషేకము, ఏకాహము, శ్రీసాయి అఖండ నామ సంకీర్తన, సత్యనారాయణస్వామి వ్రతము, స్వామివారి పాద దర్శనము అన్న సంతర్పణ కార్యక్రమాలు, అదేవిధంగా 22వ తేదీ సోమవారం ఏకాహము, అభిషేకము, లక్ష కుసుమార్చన తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. కావున పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

ప్రైడే డ్రైడే పాటించండి

- విస్తీర్ణ అధికారి మాధవరెడ్డి

సూచనలు ఇస్తున్న విస్తీర్ణ అధికారి

బెలుగుప్ప, జులై 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సచివాలయ సిబ్బంది, ఆశావర్కర్లు ఇంటింటికీ వెళ్లి ప్రైడేను డ్రైడేగా పాటించాలని తెలియజేస్తూ ప్రతి శుక్రవారం ఇంటిలో ఉండే నీటిని పారవేసి కొత్తనీటిని తీసుకుని పిల్లలకు వ్యాధులురాకుండా అరికట్టాలని ప్రజలకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయివిద్యానికేతన్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

అమరాపురం, జూలై 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలను మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు శుక్రవారం సందర్శించారు. ఒక్కలిక సేవా సమితి ఆధ్వర్యంలో నడిచే పాఠశాల యాజమాన్యం పిలుపు మేరకు పాఠశాలకు వెళ్లి విద్యార్థుల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్, విశ్వేశ్వర, నాగోనపల్లి మంజునాథ్, జయకుమార్, గురుసిద్ధప్ప, మంజు, సిహెచ్ హనుమంతరాయ, జయరామప్ప, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్లపరుషకు హాజరైన ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

పుట్టపర్తి, జులై 19, ప్రభాతవార్త

మండల పరిధిలోని నిడుమామిడిలో శుక్రవారం నిర్వహించిన ఉట్ల పరుషకు పుట్టపర్తి తొలి మహిళా శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, ఆమె మామ మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సమగ్ర అభివద్ధి జరగాలని ముక్కోటి దేవతలను కోరుకున్నట్లు తెలియజేశారు. తొలుత వీరికి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. గ్రామ శివారు ప్రాంతంలోని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహజంచి అనంతరం నిడుమామిడి అమ్మ గ్రామదేవత దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర దేశంలోనే అగ్రగామిగా నిలవాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

అన్ని సెక్షన్ కార్యాలయాలను పరిశీలించిన ఎస్పి

పుట్టపర్తి, జులై 19, ప్రభాతవార్త

సెక్షన్ కార్యాలయాలు, ఉద్యోగుల వివరాలను ఆరాతీస్తున్న ఎస్పి వి.రత్న

శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ కార్యాలయంలోని అన్ని సెక్షన్ కార్యాలయాలను నూతన జిల్లా ఎస్పి వి.రత్న శుక్రవారం పరిశీలించారు. ముఖ్యంగా సెక్షన్ కార్యాలయాల్లో ఎవరెవరు ఎటువంటి విధులు నిర్వహిస్తున్నారు? ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారి యొక్క విధులు, తదితర వివరాలను ఎఎఓ సుజాత ద్వారా అరాతీశారు. అనంతరం పలు సూచనలు చేసి విధుల పట్ల దిశా నిర్దేశం చేశారు.

విద్యాశాఖలోని సమస్యలు పరిష్కరించండి

పుట్టపర్తి, జులై 19, ప్రభాతవార్త

డిఇఓకు వినతి పత్రం అందిస్తున్న వైఎస్ఆర్‌టిఎ నాయకులు

శ్రీసత్యసాయిజిల్లా విద్యాశాఖలో ఉన్న సమస్యలను పరిష్క రించాలని కోరుతూ వైఎస్ఆర్‌టిఎ నాయ కులు రమణారెడ్డి తదితరులు డిఇఓ మీనాక్షికి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు జిల్లా విద్యా శాఖ కార్యాలయం నందు శుక్రవారం డిఇఓను కలసి సమస్యలు వివరించారు. ముఖ్యంగా పదవీ విరమణ పొందిన ఉపద్యాయుల స్థానంలో మిగిలు ఉపాధ్యాయుల పని సర్దుబాటు ద్వారా నియమించాలని, ఎస్ఎస్ఎలో ఉన్న ఖాళీలను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని,

03ATP19_03ATP19.qxd 19-07-2024 PM 10:24 Page 1

ఆర్టిఐ బోర్డులో రిటైర్డ్ అధికారి పేరు..!
- ఆయన ఛాంబర్ ముందు అలాగే ఉన్న నేమ్ బోర్డు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

పదవీ విరమణ పొందిన అధికారి పేరు ఆర్టిఐ బోర్డులో, ఆ అధికారి ఛాంబర్ ముందు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులదే. కానీ ఆ శాఖ అధికారులు ఆ బోర్డులను ప్రతిరోజు చూస్తున్నప్పటికీ వాటిని తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తుండడం గమనార్హం. జిల్లా కేంద్రంలో ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్న జి.రఘురాములు గత నెల 30న పదవీ విరమణ పొందారు. ఆయన ఇన్ చార్జ్ బాధ్యతలను లేబర్ ఆఫీసర్‌కు అదే రోజు అప్పగించడం జరిగింది. ఆ మరుసటి రోజు ఏసి ఛాంబర్ ముందు ఉన్న ఆయన నేమ్ బోర్డును, ఆర్టిఐబోర్డులో ఉన్న ఏసి పేరును తొలగించాల్సి బాధ్యత అధికారులపై ఉంది. కానీ ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన, ఆయన రిటైర్డ్ అయ్యి నేటికీ 20 రోజులు అవుతున్నప్పటికీ ఆయన పేరును ఆర్టిఐ బోర్డులో తొలగించలేదు. అలాగే ఆయన ఛాంబర్ ముందు ఉన్న నేమ్ బోర్డును కూడా తొలగించలేదు. దీనిని బట్టి చూస్తే ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వివిధ పనుల మీద ఆ కార్యాలయంకు వెళ్లిన ప్రజలు ఆర్టిఏ బోర్డులో ఉన్న రిటైర్డ్ ఏసి పేరు, ఆయన ఛాంబర్ ముందు ఉన్న నేమ్ బోర్డును చూసి ఆయన ఇంకా విధుల్లో కొనసాగుతున్నారా..? రిటైర్డ్ అయ్యారా..? అన్నది తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రిటైర్డ్ అయిన ఏసి పేరును ఆర్టిఐ బోర్డులో తొలగించి, అలాగే రిటైర్డ్ ఏసి ఛాంబర్ ముందు ఉన్న ఆయన నేమ్ బోర్డును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే దీనిపైన ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందిస్తారా..? లేదా అన్నది వేచి చూడాలి.

రిటైర్డ్ ఏసి ఛాంబర్ ముందు ఉన్న ఆయన నేమ్ బోర్డు

ఆర్టిఐ బోర్డులో మూడు చోట్ల ఉన్న రిటైర్డ్ అధికారి జి.రఘురాములు పేరు

హనుమద్ వాహన సేవలో శ్రీ పాండురంగస్వామి

పామిడి, జూలై 19 ప్రభాతవార్త

శ్రీ రుక్మిణీ సమేత పాండురంగస్వామి ఆశాడమాస బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం శ్రీ పాండురంగస్వామి హనుమద్ వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం నందు ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ పాండురంగస్వామిని హనుమద్ వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామిని దర్శించుకున్నారు. వాహన సేవల్లో పాల్గొను భక్తజనులు కోరిన వరాలను ప్రసాదిస్తాడని శాస్త్రాలు చెబుతుండగా మంగళ వాయిద్యాలతో తమ ఇళ్ళ ముంగిటకు వస్తున్న శ్రీ పాండు రంగస్వామిని ప్రజలు దర్శించుకుని పూజలను చేపట్టి తీర్థప్రసాదాలను స్వీకరిస్తూ స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి క్రిష్ణయ్య, దేవాలయాల సామాజిక కార్యకర్త కే.నారాయణమూర్తి, శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం, శ్రీ రంగ సుభేఫిర్కా భావసార క్షత్రీయ సమాజ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

.హనుమద్ వాహన సేవలో శ్రీ పాండురంగస్వామి.

రుక్మిని సమేత పాండురంగస్వామిని దర్శించుకున్న గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, జులై 19 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ రంగ సుభేఫిర్కా భగవాన్‌దాస్ దేవాలయం నందు శుక్రవారం గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ రుక్మిని సమేత పాండురంగస్వామిని దర్శించుకున్నారు. దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి కృష్ణయ్య ఆహ్వానం మేరకు శ్రీ రుక్మిణీ సమేత పాండురంగ స్వామి ఆశాడమాస బ్రహ్మోత్స వాలకు హాజరైన గుమ్మనూరు ఈశ్వర్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో భావసార క్షత్రీయులు గుమ్మనూరు ఈశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ చత్రపతి శివాజి మహారాజ్, టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ఆర్.ఆర్. రమేష్, జింకల సంజీవకుమార్, వడ్డేశివ, టి.టి.రమణ్‌రావు, బొమ్మా మోహన్, కరూరు శివశంకర్, జనసేనపార్టీ అధ్యక్షులు ధనుంజయ, బిజేపి అధ్యక్షులు అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మనూరు ఈశ్వర్‌ను సన్మానిస్తున్న భావసార క్షత్రీయులు

పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఆర్‌కె పాఠశాలపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాయలంలో ఏడి నాగరాజుకు వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో వికలాంగుల కాలనీలో ఉన్న ఎస్ఆర్‌కె పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి నాగరాజుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయి స్వామి మాట్లాడుతూ.. నిన్నటి రోజున రాప్తాడు మండలం ఎర్రగుంటపల్లి దగ్గర ఎస్ఆర్‌కె పాఠశాలకు సంబంధించిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతూ పాఠవాల బస్సును చెట్టుకు ఢీ కొని పల్టీ కొట్టడం జరిగిందన్నారు. దాదాపు బస్సులో 57 మంది విద్యార్థులు ఉండడంతో ఎవరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్న పాఠశాల యాజమాన్యానికి కనపడలేదా లేక విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని పాఠశాల యాజమాన్యంపై మండి పడ్డారు. బస్సులో కెపాసిటీ 40 మంది విద్యార్థులు ఉంటే ఆ బస్సులో 67 మంది విద్యార్థులను ఎక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శిలు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి స్వరూప నాయకులు రాధా జ్యోతి పవన్ తారక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జిల్లా ఎస్పీ మురళీకృష్ణను కలిసిన జనవిజ్ఞానవేధిక నాయకులు

పామిడి, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎస్పీ మురళీకృష్ణను శుక్రవారం జనవిజ్ఞాన వేధిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్‌యాదవ్, మండల అధ్యక్షులు బంగారు శీన కలిశారు. జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన మురళీకృష్ణను మర్యాదపూర్వ కంగా కలిసి ఆయనను సన్మానించి మొక్కను అందజేసినట్లు డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్, బంగారు శీన తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యలపై తక్షణం స్పం దిస్తూ వాటి పరిష్కారానికి చ ర్యలు చేపడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, ప్రజలకు చట్టాలపై అవగాహణ కల్పిస్తూ శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేయాలని ఈక్రమంలో మావంతు సహకారం అందిస్తామని తెలియజేయటం జరిగిందన్నారు. అనంతరం అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను కలిసిన వారు ఆయనను సన్మానించి జనవిజ్ఞానవేధిక స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాల్లో బాగస్వాములు కావాలని కోరారు.

జిల్లా ఎస్పీ మురళీకృష్ణకు మొక్కను అందజేస్తున్న దృశ్యం.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి
- మెప్మా టిఎంసి చంద్రశేఖర్

పామిడి, జులై 19 ప్రభాతవార్త

మొక్కలు నాటుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మెప్మా టిఎంసి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు హరితవనం కార్యక్రమంలో బాగంగా శుక్రవారం పట్టణ మహిళా సమాఖ్య ఆద్యర్యంలో మెప్మా కార్యాలయ ఆవరణలో టిఎంసి చంద్రశేఖర్ మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందిద్దామని తెలిపారు. మొక్కలను నాటడం కారణంగా అవి పెరిగి నీడనిస్తూ పర్యావర ణాన్ని పరిరక్షిస్తాయని తద్వార వర్షాలు కురుస్తాయన్నారు. భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రకృతిని కాపాడుకోవటానికి మొక్కలను నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించి పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించాల్సిన అవసరం ఎంతైనావుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మెప్మా ఆర్పీలు, గ్రామైఖ్య మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీలతో కలిసి మొక్కను నాటుతున్న మెప్మా టిఎంసి చంద్రశేఖర్.

దానిమ్మలో అధిక దిగుబడి కొరకు రైతులకు సూచనలు
- ఉద్యాన అధికారి శైలజా

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

దానిమ్మలో అధిక దిగుబడి కొరకు కాపు నియంత్రణ, బ్యాక్టీరి యా నివా రణపై తీసుకోవాల్సిన చర్యలను రైతులకు ఉద్యాన అధికారి శైలజా తెలియ జేశారు. ఆమె శుక్రవారం మండల పరిధి లోని జులా కాలువ గ్రామం లో దానిమ్మ, అరటి, చీని, తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా దాని మ్మ పంట వాడు దశలో ఇప్పుడు ఉన్నందు వలన అధిక దిగుబడి కొరకు రైతులు ప్రధానంగా కొమ్మలు కత్తిరింపు చేసుకో వాలని, కొమ్మల కత్తిరింపులో తప్పనిసరిగా కత్తెరలను డెటాల్ సొల్యూ షన్‌లో ముంచి కత్తిరించడం వల్ల బ్యాక్టీరియా తెగులును నివారించ వచ్చన్నారు. కొమ్మలు కత్తిరించిన తర్వాత ప్రతి మొక్కకు 100 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ని మొక్కల పాదాల చుట్టూ వేయాలని, లేదా 25 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ను ఒక లీటరుతో కలిపి మొక్క మొత్తం తడిచే విధంగా స్ప్రే చేయాలన్నారు. 10 రోజుల తర్వాత పంట పూత కాయ దశకు ఇవ్వాల్సిన ఎరువులు 19.19.19, 13.0.45 సూక్ష్మదా తో కృత్రిమ ఎరువులను ఒక ఎకరాకు 3 కిలోల చొప్పున డ్రిప్‌లో పంపించా లి. మొదటి దశలోనే ఆకుల పైన, కొమ్మలపైన బ్యాక్టీరియా తెగులు కనిపిస్తే సూడోమోనాస్ జీవన ఎరువును ఎకరాకు 2 కెజిలు పశువుల ఎరువు తోపాటు కలిపి మొక్క మొదలు దగ్గర వేసి నీరు పెట్టాలన్నారు. ఇలా చేయడం వల్ల తొలి దశలోనే బ్యాక్టీరి యా లక్షణాలు ఉన్న తోటను రక్షించు కోవచ్చని బ్యాక్టీరియాను అరికట్టం వల్ల దానిమ్మలో అధిక దిగుబడులు పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది పవన్‌కుమార్; గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

దానిమ్మ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యాన అధికారి శైలజా

గనులకు అనుమతులు ఇవ్వండి - ప్రజలు
- ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని అభిప్రాయం
- పర్యావరణ అనుమతులు కోరుతూ ప్రజాభిప్రాయసేకరణ

యాడికి, జూలై 19 ప్రభాతవార్త

ఆర్డీఓ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామం జాతీయ రహదారి సమీపం, పెద్దగని ప్రదేశం వద్ద శుక్రవారం పర్యావరణ అనుమతులు కోరుతూ ప్రజాభిప్రాయసేకరణ నిర్వహించారు. రామ్మోహన్‌రావు యాజమాన్యం డోలమైట్ స్టీ బైట్‌మైన్ 16.896 హెక్టార్లు, సాలీన ఉత్పత్తి డోలమైట్ 82.650 టిపిఎం, స్టీ బైట్ 5700 టిపిఎం, సర్వే నెంబర్ 7 గని అనుమతులు పునరుద్ధరించాలని ప్రాజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా క్రిష్టిపాడు సర్పంచు శివకృష్ణ మాట్లాడుతూ గనులు పునరుద్ధరిస్తే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని గ్రామ ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా వందలాది మంది జీవనోపాధి వుంటుందని పేర్కొన్నారు. దేశానికి యువత ఆదర్శంగా వుండాలని, అలాంటి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఇలాంటి గనులు కొనసాగించాలని, పర్యావరణ సమతుల్యతను కాపాడే మొక్కలను పెంచుతూ వాటిని సంరక్షిస్తూ గనులకు అనుమతులు మంజూరు చేయాలని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన యువకుడు హాజీ బాష పేర్కొన్నారు. ఇలా ఎక్కువ భాగం గని అనుమతులు కోరుతూ పర్యావరణాన్ని సంరక్షించాలని వారి వారి అభిప్రా యాన్ని వెలిబుచ్చారు. ప్రజలు అడిగిన ప్రతి సమస్యను సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని గని యజమాని రవిప్రసాద్ ఆర్డీఓ సమక్షంలో భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషరామ్‌సింగ్, పర్యావరణ అధికారులు, సిఐ రోషన్, ఎన్‌జిఓలు, ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గని మంజూరు చేయాలని కోరుతున్న యువకుడు హాజీబాష

భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 21వ తేది నుంచి భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందు వల్ల వాటిని ఎదుర్కొనేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రస్తుతం లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలను వారు చర్చించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

పెట్టుబడి సహాయాన్ని వెంటనే ప్రకటించాలి

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20వేలు వెంటనే రైతు లకు ప్రకటించాలని ఏపి కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ .. 2023 ఖరీఫ్, రబి ఇన్సూ రెన్స్ ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధిహా మీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోమండల కార్యదర్శి సుంకన్న, మండల అధ్యక్షులు రామాంజినేయులు, ఎరిస్వామి, కుళ్లాయి స్వా మి, ఆంజినేయులు, ఓబులేసు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నేతలు

భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - తహశీల్దార్

యాడికి, జూలై 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహశీల్దార్ మోహనవల్లి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుండాలని పలు సూచనలు, సలహాలు అందించారు. అవసరమైతే ప్రజలు జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8500292992, 085542 20009కు ఫోన్ చేయాలని తహశీల్దార్ పేర్కొన్నారు. జిల్లాలో రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం వుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ తెలియచేసిందని కావునా ప్రజలందరూ నీటి ప్రవాహాల వద్దకు వెళ్లరాదన్నారు. వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు అవకాశం వుంటుందని కావునా చెట్ల కింద, చెట్ల సమీపంలో, టవర్స్ వద్ద వుండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్, మొబైల్‌ఫోన్ ఉపయోగించరాదన్నారు. విద్యుత్ తీగలకు, స్తంభాలకు దూరంగా వుండాలన్నారు. అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిప్యూటి తహశీల్దార్ బాలమ్మ, ఎంపిడిఓ సావిత్రి, వైద్యాధికారులు దేవ రాజన్, శ్రీరామ్, ఐకెపి ఏపి ఎం చంద్రశేఖర్, ట్రాన్స్‌కో ఎఇ రాజారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారీ వర్షాలపై అప్రమత్తంగా వుండాలని తెలియచేస్తున్న తహశీల్దార్

రోగులకు వైద్యం అందించడంలో విఫలమైన అత్యవసరం చికిత్స విభాగం

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్న సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని అనంతపురం గవర్నమెంట్ హాసుపత్రిలో ఆర్‌సిపిఐ రెవల్యూ షనరీ కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూపరిం టెండెంట్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధ ంగా అత్యవసరంగా వచ్చిన రోగులకు ఫ్రక్చర్ లేక ఎమర్జెన్సీ విభాగం నుంచి సిటీ స్కాన్‌కు గాని లేదా ఎక్స్‌రాలకు గాని తీసుకెళ్లాలనుకుంటే చాలా సేపు వేచి ఉండాల్సి వస్తుంది. అలాగే వైద్యం కోసం వచ్చిన రోగులను స్టాంపు కోసమని సంతకాల కోసమని చీటికి మాటికి తిప్పుతున్నారు. అత్యవ సరంగా యాక్సిడెంట్లు అయి గాయాలతో వచ్చిన రోగులను కనీసం డ్రైస్సింగ్ చేయడానికి కూడా తగిన సిబ్బంది ఆ విభాగంలో లేరు. ఎమర్జెన్సీగా వచ్చిన రోగులను సరైన సమయానికి వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపిఐ జిల్లా కార్యదర్శి సంతోష్, జిల్లా నాయకులు అబ్దుల్ ఆలం, చిన్న, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎంపి అంబికాను కలిసిన రాజశేఖర్ యాదవ్

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ ఎంపి అంబికా లక్ష్మీనారాయణను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివా సంలో మాజీ తెలుగు యువత కార్యదర్శి కాలయ రాజశే ఖర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంత ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

కక్కలపల్లి కాలనీ పంచాయితీ అభివృద్ధికి కృషి చేయండి
ఇన్‌చార్జ్ కార్యదర్శి (ఎఫ్ఏసి) ని కోరిన నాయకులు

అనంతపురం రూరల్, జూలై19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సలహాలను పాటిస్తూ పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి,మాజీ సర్పంచ్ సుశీలమ్మ ప్రకాష్,టిడిపి నాయకులు భాస్కర్,రంగ నాయకులు, పెద్ద రాజు ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శి (ఎఫ్ఏసి) హిదయతుల్లాను కోరారు.కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా హిదయతుల్లాను ఎంపిడిఓ వై.పుల్లయ్య నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన హిదయతుల్లాను గ్రామ సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి,మాజీ సర్పంచ్ సుశీలమ్మ ప్రకాష్,టిడిపి నాయకులు భాస్కర్,రంగనాయకులు,పెద్దరాజు కలసి పుష్పగుచ్చాం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి కక్కలపల్లి కాలనీ పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సలహాలను పాటిస్తూగ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు,టిడిపి నాయకులు,సచివాలయ సిబ్బంది,పంచాయితీ కార్మికులను సమన్వయం చేసుకుని పంచాయితీని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఇన్‌చార్జ్ కార్యదర్శి హిదయతుల్లాకు పుష్పగుచ్చాం అందజేస్తున్న నాయకులు

కక్కలపల్లి కాలనీ పంచాయితీ అభివృద్ధి బాటలో నడిపిస్తా
ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన హిదయతుల్లా.

అనంతపురం రూరల్,జూలై19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సలహాలను పాటిస్తూ సర్పంచ్,ఎంపిటిసిలు, టిడిపి, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్మికులను సమన్వయం చేసుకుని పంచాయితీ అభివృద్ధి బాటలో నడిపించడానికి కృషి చేస్తానని ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శి హిదయ తుల్లా తెలిపారు.కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వహించే లక్ష్మీనా రాయణ సెలవులో వెళ్లడంతో ఆ పంచాయితీకి ఇన్‌చార్జ్ కార్యదర్శిగా (ఎఫ్ఏసి)గా హిదయతుల్లాను ఎంపిడిఓ వై.పుల్లయ్య నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఇన్‌చార్జ్ కార్యదర్శిగా (ఎఫ్ఏసి)గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హిదయతుల్లా మాట్లాడుతూ కక్కలపల్లి కాలనీ పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సలహాలను పాటిస్తూ గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు,టిడిపి,వైసిపి నాయకులు,సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్మికులను సమన్వయం చేసుకుని పంచాయితీని అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానన్ని తెలియజేశారు.

బాధ్యతలు చేపడుతున్న హిదయతుల్లా

సమగ్ర శిక్ష సీఎంఓపై చర్యలు తీసుకోవాలి
- స్టూడెంట్ కిట్ రవాణా చార్జీలు ఎంఈఓ-2 ఖాతాల్లో జమా చేయకపోవడంపై నిరసన

మాట్లాడుతున్న సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

నగరంలోని ఉపాధ్యా భవన ంలో శుక్రవారం సాయం త్రం ఎంఈఓ-2 సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్రఉ పాధ్యక్షులు హెచ్.గురుప్రసాద్, రాష్ట్ర సలహాదారులు హెచ్. రామచంద్రలు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా ఎంఈఓ-2 అసోషియేషన్ పక్షాన స్టూడెంట్ క ఇట్ రవాణా చార్జీలు, ఇతర అలవెన్స్‌లకు చెందిన మొత్తాన్ని మొదటి నుంచి ఈ విధులు నిర్వహి స్తున్నటువంటి మెమో-2 లకు వేయకపోవడం బాధాకర మన్నారు. దీనిపై అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ కూడా స్పంది ంచకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ఎంఈఓ-2 అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి, జిల్లా గౌర వాధ్యక్షులు లింగానాయక్, ఎంఈఓ-2లు మనోహర, ఓబుళపతి, హరికృష్ణ, సనవర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ డిడికి శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

ఎస్సీ వెల్ఫేర్ డిడి(ఎఫ్ఎసి)గా కుష్బూ కొఠారి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం ఎస్సీ వెల్ఫేర్ జిల్లా కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది డిడిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాం క్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ంలో పర్యవేక్షకులు వెంకటలక్ష్మి, రవికాంత్, గోవిందమ్మ, సీనియర్, జూని యర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వెల్ఫేర్ డిడికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ

ఐదేళ్లలో నేషనల్ పార్కును సర్వనాశనం చేశారు

- నగర శివారులోని నేషనల్ పార్క్‌ను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

నేషనల్ పార్కును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి తదితరులు

అనంతపురం అర్బన్, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం నగర శివారులో ఉన్న నేషనల్ పార్కును వైసీపీ నాయకులు అధ్వానంగా మార్చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నేషనల్ పార్కును సంబంధిత అధికా రులతో పాటు కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. పార్కులో ఉన్న ప్రతి ఒక్కటి ఆయన చూసి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆరా తీశారు. కనీసం టాయిలెట్లు నీటి సౌకర్యంకూడా లేకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధ్వానంగా మారిన నేషనల్ పార్క్ స్థలాలను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని శిల్పారామంకు మించి ఇక్కడ పరిస్థితి ఉందని, కానీ కేవలం టిడిపి అభివృద్ధి చేసిందన్న ఒకే ఒక కారణంతో దీనిని నిర్లక్ష్యం చేశారన్నా రు. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చి విజిట్ చేసిన పాపాన పోలేదన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వన్నీ నాశనం చేశారని విమర్శి ంచారు. నేషనల్ పార్కును కేవలం నగర వాసులు మాత్రమే కాకుండా జిల్లా ప్రజలంతా సందర్శించే విధంగా ఇక్కడ మార్పులు తీసుకొస్తామని దగ్గుపాటి అన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, పార్లమె ంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ జడ్పిటిసి చమన్‌సాబ్ తన యుడు డాక్టర్ ఉమర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ డిష్ నాగరాజు, టిడిపి నాయకుడు రాయల్ మధు, డాక్టర్ హరి ప్రసాద్, లింగ మయ్యస్వామి, బిసి సెల్ నాయ కుడు జోగి రాజేంద్ర, కాటమయ్య, సాధిక్, రహీమ్, దాదాపీర్, ధనమూర్తి, శోభ, శశికళ, కృష్ణమూర్తి, వెంకటేష్, ఆనంద్, అశోక్, ప్రభాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ బోర్డులో రిటైర్డ్ అధికారి పేరు..!

- ఆయన ఛాంబర్ ముందు అలాగే ఉన్న నేమ్ బోర్డు

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

పదవీ విరమణ పొందిన అధికారి పేరు ఆర్టిఐ బోర్డులో, ఆ అధికారి ఛాంబర్ ముందు ఏర్పాటు చేసిన బోర్డులను తొలగించాల్సిన బాధ్యత ఆ శాఖ అధికారులదే. కానీ ఆ శాఖ అధికారులు ఆ బోర్డులను ప్రతిరోజు చూస్తున్నప్పటికీ వాటిని తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తుండడం గమనార్హం. జిల్లా కేంద్రంలో ఆర్టిఓ ఆఫీస్ ఎదురుగా ఉన్న జిల్లా కార్మిక శాఖ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్‌గా పని చేస్తున్న జి.రఘురాములు గత నెల 30న పదవీ విరమణ పొందారు. ఆయన ఇన్ చార్జ్ బాధ్యతలను లేబర్ ఆఫీసర్‌కు అదే రోజు అప్పగించడం జరిగింది. ఆ మరుసటి రోజు ఏసి ఛాంబర్ ముందు ఉన్న ఆయన నేమ్ బోర్డును, ఆర్టిఐబోర్డులో ఉన్న ఏసి పేరును తొలగించాల్సి బాధ్యత అధికారులపై ఉంది. కానీ ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయడం వలన, ఆయన రిటైర్డ్ అయ్యి నేటికీ 20 రోజులు అవుతున్నప్పటికీ ఆయన పేరును ఆర్టిఐ బోర్డులో తొలగించలేదు. అలాగే ఆయన ఛాంబర్ ముందు ఉన్న నేమ్ బోర్డును కూడా తొలగించలేదు. దీనిని బట్టి చూస్తే ఆ శాఖ జిల్లా ఉన్నతాధికారి ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. వివిధ పనుల మీద ఆ కార్యాలయంకు వెళ్లిన ప్రజలు ఆర్టిఏ బోర్డులో ఉన్న రిటైర్డ్ ఏసి పేరు, ఆయన ఛ్యాంబర్ ముందు ఉన్న నేమ్ బోర్డును

రిటైర్డ్ ఏసి ఛాంబర్ ముం దు ఉన్న ఆయన నేమ్ బోర్డు

ఆర్టిఐ బోర్డులో మూడు చోట్ల ఉన్న రిటైర్డ్ అధికారి జి.రఘురాములు పేరు

చూసి ఆయన ఇంకా విధుల్లో కొనసాగుతున్నారా..? రిటైర్డ్ అయ్యారా..? అన్నది తెలియక గందరగోళానికి గురవుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి రిటైర్డ్ అయిన ఏసి పేరును ఆర్టిఐ బోర్డులో తొలగించి, అలాగే రిటైర్డ్ ఏసి ఛాంబర్ ముందు ఉన్న ఆయన నేమ్ బోర్డును తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. అయితే దీనిపైన ఆ శాఖ ఉన్నతాధికారులు స్పందిస్తారా..? లేదా అన్నది వేచి చూడాలి.

నీటి పంపింగ్‌కు పకడ్బందీ చర్యలు చేపట్టండి

-స్పెషల్ ఆఫీసర్, అనంత నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ - నింబగల్లువద్ద ఎస్ఎస్ ట్యాంకులు, ఉదిరిపికొండ స్కీమ్ పరిశీలన - హంద్రీనీవా కాలువ పక్కన పంప్‌హౌస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఆదేశం

ఉరవకొండ, జూలై 19 ప్రభాతవార్త

తుంగభద్ర జలాశయం నుండి హెచ్ఎల్‌సీ కాలువకు నీటి విడుదల తరువాత సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లోకి నీటి పంపింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులకు నీటి పంపింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్‌ను ఆదేశించారు. ఈ క్రమంలోనే కమీషనర్ మేఘస్వరూప్ శుక్రవారం సాయంత్రం ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా, ఉరవకొండ డీఈఈ అంజుమన్ సఫ్రీన్‌తో కలిసి మండల పరిధిలోని నింబగల్లు గ్రామం వద్దగల సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను, పంప్ హౌస్, హెచ్ఎల్‌సీ కాలువ నుండి నీటి పంపింగ్‌కు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామంలోగల జీఎల్ఎస్ ఆర్, అక్కడి నుండి ఉరవకొండ వరకు ఏర్పాటు చేయనున్న ప్రత్యేక పైప్‌లైన్ తోపాటు ఉరవకొండ మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీ పంలో హంద్రనీవా ప్రధాన కాలువ పక్కన పంప్‌హౌస్ ఏర్పాటుకు అనువైన భూ మిని పరిశీలించారు. ఈ సం దర్భంగా నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎక్కడా ఎలాంటి నిర్లక్ష్యం, పొరపా ట్లకు తావులేకుండా నీటి పంపి ంగ్ పకడ్బందీగా నిర్వహించి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నింపుకో వాలని ఆదేశించారు. ఫిల్టర్ బెడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టి నీటి శుద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. హంద్రీనీవా కాలువ పక్కన పంప్‌హౌస్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని ఆదేశించారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకును పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ హేసాన్‌బాషా

పాఠశాల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ఆర్‌కె పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాయలంలో ఏడి నాగరాజుకు వినతి

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో వికలాంగుల కాలనీలో ఉన్న ఎస్ఆర్‌కె పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఈరోజు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఏడి నాగరాజుకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్ళాయి స్వామి మాట్లాడుతూ.. నిన్నటి రోజున రాప్తాడు మండలం ఎర్రగుంటపల్లి దగ్గర ఎస్ఆర్‌కె పాఠశాలకు సంబంధించిన బస్సు డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతూ పాఠవాల బస్సును చెట్టుకు ఢీ కొని పల్టీ కొట్టడం జరిగిందన్నారు. దాదాపు బస్సులో 57 మంది విద్యార్థులు ఉండడంతో ఎవరికి ఏమి కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ మద్యం సేవించి బస్సు నడుపుతున్న పాఠశాల యాజమాన్యానికి కనపడలేదా లేక విద్యార్థుల ప్రాణాలు అంటే లెక్క లేదా అని పాఠశాల యాజమాన్యంపై మండి పడ్డారు. బస్సులో కెపాసిటీ 40 మంది విద్యార్థులు ఉంటే ఆ బస్సులో 67 మంది విద్యార్థులను ఎక్కించుకు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శిలు మంజునాథ్ ఉమా మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి స్వరూప నాయకులు రాధా జ్యోతి పవన్ తారక్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

శబాష్ ద్వారకా..- బాస్కెట్‌బాల్ క్రీడాకారున్ని సత్కరించిన జేసిపిఆర్, జేసి అస్మిత్

అనంతపురం కల్చరల్, జులై 19 ప్రభాతవార్త

బాస్కెట్‌బాల్ భారత జట్టులో చోటు సంపాదించడమే కాకుండా.. ఇటీవల శ్రీలంకలో జరిగిన మ్యాచ్‌లో సైతం రాణించి దేశానికే గర్వకారణంగా నిలిచిన అనంతపురం వాసి ద్వారకానాథ్‌రెడ్డిని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో తాడిపత్రికి ద్వారకానాథ్‌రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను తాడిపత్రిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేసి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారుడు ద్వారకానాథ్‌రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే జేసి అస్మిత్‌రెడ్డి కూడా అభినందనలు తెలియజేశారు. అనంతరం జేసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నీలాంటి క్రీడాకారుడి అవసరం దేశానికి ఉందని, అనంతపురం నుంచి ఇండియా జట్టులో చోటు సంపాదించుకోవడమే కాకుండా ఇటీవల శ్రీలంకలో జరిగిన మ్యాచ్‌లో సైతం తనదైన శైలిలో అత్యు త్తమ ప్రతిభ కనబర్చి జట్టు విజయానికి దోహదపడడం గర్వకారణమని ద్వారకానాథ్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ద్వారకానాథ్‌రెడ్డి తండ్రి ద్వారకా హరినాథ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

క్రీడాకారున్ని అభినందిస్తున్న జేసి ప్రభాకర్‌రెడ్డి, జెసి అస్మిత్‌రెడ్డి

దానిమ్మలో అధిక దిగుబడి కొరకు రైతులకు సూచనలు

- ఉద్యాన అధికారి శైలజా

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

దానిమ్మలో అధిక దిగుబడి కొరకు కాపు నియంత్రణ, బ్యాక్టీరి యా నివా రణపై తీసుకోవాల్సిన చర్యలను రైతులకు ఉద్యాన అధికారి శైలజా తెలియ జేశారు. ఆమె శుక్రవారం మండల పరిధి లోని జులా కాలువ గ్రామం లో దానిమ్మ, అరటి, చీని, తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా దాని మ్మ పంట వాడు దశలో ఇప్పుడు ఉన్నందు వలన అధిక దిగుబడి కొరకు రైతులు ప్రధానంగా కొమ్మలు కత్తిరింపు చేసుకో వాలని, కొమ్మల కత్తిరింపులో తప్పనిసరిగా కత్తెరలను డెటాల్ సొల్యూ షన్‌లో ముంచి కత్తిరించడం వల్ల బ్యాక్టీరియా తెగులును నివారించ వచ్చన్నారు. కొమ్మలు కత్తిరించిన తర్వాత ప్రతి మొక్కకు 100 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ని మొక్కల పాదాల చుట్టూ వేయాలని, లేదా 25 గ్రాముల బ్లీచింగ్ పౌడర్‌ను ఒక లీటరుతో కలిపి మొక్క మొత్తం తడిచే విధంగా స్ప్రే చేయాలన్నారు. 10 రోజుల తర్వాత పంట పూత కాయ దశకు ఇవ్వాల్సిన ఎరువులు 19.19.19, 13.0.45 సూక్ష్మదా తో కృత్రిమ ఎరువులను ఒక ఎకరాకు 3 కిలోల చొప్పున డ్రిప్‌లో పంపించా లి. మొదటి దశలోనే ఆకుల పైన, కొమ్మలపైన బ్యాక్టీరియా తెగులు కనిపిస్తే సూడోమోనాస్ జీవన ఎరువును ఎకరాకు 2 కెజిలు పశువుల ఎరువు తోపాటు కలిపి మొక్క మొదలు దగ్గర వేసి నీరు పెట్టాలన్నారు. ఇలా చేయడం వల్ల తొలి దశలోనే బ్యాక్టీరి యా లక్షణాలు ఉన్న తోటను రక్షించు కోవచ్చని బ్యాక్టీరియాను అరికట్టం వల్ల దానిమ్మలో అధిక దిగుబడులు పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా సిబ్బంది పవన్‌కుమార్; గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

దానిమ్మ చెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

రైతులకు సూచనలు చేస్తున్న ఉద్యాన అధికారి శైలజా

సమస్యల పరిష్కారానికి చర్యలు - నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్

అనంతపురం కలెక్టరేట్, జులై 19 ప్రభాతవార్త

ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలోని శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయి బోర్డు, ఎన్ఎస్ఆర్‌డిడబ్ల్యుపిల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరే ట్‌లోని రెవెన్యూ భవనంలో ఆర్‌డబ్ల్యుఎస్ పరిధిలోని శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, సత్యసాయి బోర్డు, ఎన్ఎస్ఆర్‌డిడబ్ల్యుపి పథకాల పరిధిలో నెలకొన్న సమస్యలపై ఆర్‌డబ్ల్యుఎస్ డిఇలు, ఏఇలు, ఒఅండ్ ఎం కాంట్రాక్టర్లతో నగరపాలకసంస్థ కమీషనర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమీషనర్ మాట్లాడుతూ ఆయా పథకాల పరిధిలో తాగునీటి సరఫరా ఆగకుండా అవసరమైన చర్యలు చేపట్టాల న్నారు. ఆయా పథకాల కింద వున్న వర్కర్స్ యూనియన్‌లతో కూర్చుని వారి సమస్యలపై మాట్లాడాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇకి సూచించారు. ఆయా పథకాల పరిధిలో పనిచేస్తున్న వర్కర్లకు సంబంధించి జీతాలు, తదితర సమస్యల విషయంపై పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టాలో ఆలోచించాలన్నారు. కాంట్రాక్టర్లకు తెలియచేసిన పెండింగ్ బిల్లులు, అన్ని సమస్యలపై జిలత్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, జిల్లా పరిషత్ డిప్యూటి సిఇఒ లలితా బాయి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇలు, ఎఇలు, ఒఅండ్ఎం కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్

హాజరైన అధికారులు

భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా 21వ తేది నుంచి భారీ వర్షాలు, వరదలు వచ్చే అవకాశం ఉన్నందు వల్ల వాటిని ఎదుర్కొనేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖ అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ప్రస్తుతం లోతట్టు ప్రాంతాల్లో నివశిస్తున్న ప్రజల కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన అన్ని రకాల చర్యలను వారు చర్చించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వారు హెచ్చరించారు.

మాట్లాడుతున్న ఎంఈఓ నరసింహరాజు

పెట్టుబడి సహాయాన్ని వెంటనే ప్రకటించాలి

వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం నేతలు

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం 20వేలు వెంటనే రైతులకు ప్రకటించా లని ఏపి కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సచివాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్య దర్శి భాస్కర్ మాట్లాడుతూ .. 2023 ఖరీఫ్, రబి ఇన్సూ రెన్స్ ప్రకటించాలని, కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉపాధిహా మీ కూలీలకు 200 రోజులు పని కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లోమండల కార్యదర్శి సుంకన్న, మండల అధ్యక్షులు రామాంజినేయులు, ఎరిస్వామి, కుళ్లాయి స్వామి, ఆంజినేయులు, ఓబులేసు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

అమరాపురం, జూలై 19 ప్రభాతవార్త

అమరాపురం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి ఈరన్న అధ్యక్షతన ఎంపిడిఒ భాస్కర్ సమక్షంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు సేవ చేసే తత్వాన్ని అలవర్చుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే చేయాలని, అనంతరం పార్టీలకు అతీతంగా మడకశిర నియోజకవర్గం అభివృద్ధి చేసుకుందామన్నారు. అధికారులు తమ శాఖాపరమైన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎమ్మెల్యే సూచించారు. గత ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాల వల్ల నాడు – నేడు పనులకు సిమెంట్ రాని పరిస్థితి నెలకొందన్నారు. అనంతరం శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. వ్యవసాయంపై వ్యవసాయాధికారి మంజునాథ్, ఆరోగ్యంపై డాక్టర్ అంబరీష్, డాక్టర్ భార్గవ్, విద్యుత్‌పై ఎఇ సిద్దేశ్వర, విద్యాశాఖపైన ఎంఇఒ వెంకటరమణనాయక్, రెవెన్యూపైన తహశీల్దార్ వెంకటసుబ్బయ్య, తాగునీటిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ప్రత్యూషలు ఆయా శాఖల ప్రగతి నివేదికను సభలో వివరించారు. అదేవిధంగా మండల అభివృద్ధి సంక్షేమంపై ఎంపిపి ఈరన్న, ఎంపిటిసిలు నారాయణగౌడ్, హనుమం తరాయ, ఓంకారస్వామి, శ్వేత, నరసింహమూర్తి, కెంచప్ప, తదితరులు వివరించారు. అదేవిధంగా సర్పంచులు రాధమ్మ, గోవిందప్ప, తిప్పేస్వామి, తదితరులు గ్రామ పంచాయతీల్లో వున్న నప్రధాన సమస్యలను ఎమ్మె ల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య విద్య ఆరోగ్యంతో పాటు వ్యవసాయంపైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం చేయాలని సభలో ఎంపిటిసిలు కోరారు. వ్యవసాయశాఖ తరుపున సిరికల్చర్ హార్టికల్చర్ శాఖల వారు ప్రతి వారానికి ఒకసారి రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. మండలంలోని వక్క చెట్లు వున్న రైతులు పూర్తి నివేదిక తయారు చేసి ఇతర పండ్ల తోటలకు వచ్చే ప్రభుత్వ రాయితీలను రైతులకు అందే విధంగా కృషిచేయాలన్నారు. అధికారులు కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రజాసేవ చేయ డానికి అవకాశం కల్పిస్తామని కేవలం కార్యాలయానికి వచ్చాము వెళ్లాము అని కాకుండా తాము ఎంత వరకు ప్రజలకు న్యాయం చేశామనేదాన్ని గ్రహించాలన్నారు. కార్యక్రమం అనంతరం వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రుణ సౌకర్యాలను మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా లబ్ది పొందాలన్నారు. అనంతరం ఏపిఎం తిప్పన్న సమక్షంలో మండల సమ్మె తరుపున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరాపురం జెడ్‌పిటిసి స్వారక్క నరసింహమూర్తి, వైస్ ఎంపిపి కృష్ణమూరిత, ఎంపిటి సి జయరాం, ఎపిఒ జగదీష్, ఆర్టీసి అధికారులు, వెటర్నరీ అధికారులు, గ్రామ కార్యదర్శు లు, ఇంజనీర్ అసిస్టెంట్లు, సచివాలయం సిబ్బంది, మం డల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్‌పిటిసి నరసింహ మూర్తి, శివరుద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి జయరామప్ప, ఎస్‌సి సెల్ నియోజ కవర్గం అధ్యక్షులు జయకుమార్, దాదు, మారుతిప్ర సాద్, విశ్వేశ్వరప్ప, మాజీ ఎంపిపి కృష్ణమూర్తి, శివకుమార్‌యాదవ్, నాగోనపల్లి మంజునాథ్, ఎంజారప్ప, శివరాజ్‌యాదవ్, రఘు, తమ్మ రయప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచులు, ఎంపిటిసిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

రోగులకు వైద్యం అందించడంలో విఫలమైన అత్యవసరం చికిత్స విభాగం

అనంతపురం న్యూటౌన్, జులై 19 ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్న సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని అనంతపురం గవర్నమెంట్ హాసుపత్రిలో ఆర్‌సిపిఐ రెవల్యూ షనరీ కమ్యునిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూపరిం టెండెంట్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదే విధ ంగా అత్యవసరంగా వచ్చిన రోగులకు ఫ్రక్చర్ లేక ఎమర్జెన్సీ విభాగం నుంచి సిటీ స్కాన్‌కు గాని లేదా ఎక్స్‌రాలకు గాని తీసుకెళ్లాలనుకుంటే చాలా సేపు వేచి ఉండాల్సి వస్తుంది. అలాగే వైద్యం కోసం వచ్చిన రోగులను స్టాంపు కోసమని సంతకాల కోసమని చీటికి మాటికి తిప్పుతున్నారు. అత్యవ సరంగా యాక్సిడెంట్లు అయి గాయాలతో వచ్చిన రోగులను కనీసం డ్రెస్సింగ్ చేయడానికి కూడా తగిన సిబ్బంది ఆ విభాగంలో లేరు. ఎమర్జెన్సీగా వచ్చిన రోగులను సరైన సమయానికి వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సిపిఐ జిల్లా కార్యదర్శి సంతోష్, జిల్లా నాయకులు అబ్దుల్ ఆలం, చిన్న, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఎంపి అంబికాను కలిసిన రాజశేఖర్ యాదవ్

శింగనమల, జులై 19 ప్రభాతవార్త

అనంతపురం పార్లమెంట్ ఎంపి అంబికా లక్ష్మినారాయణను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివా సంలో మాజీ తెలుగు యువ త కార్యదర్శి కాలయ రాజశే ఖర్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అనంత ఎంపి అంబికా లక్ష్మినారాయణకు పూల బొకేను అందిస్తున్న దృశ్యం

కక్కలపల్లి కాలనీ పంచాయితీ అభివృద్ధికి కృషి చేయండి

ఇన్‌చార్జ్ కార్యదర్శి (ఎఫ్ఏసి) ని కోరిన నాయకులు

అనంతపురం రూరల్, జూలై19ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు సలహాలను పాటిస్తూ పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సుశీలమ్మ ప్రకాష్, టిడిపి నాయకులు భాస్కర్, రంగ నాయకులు, పెద్ద రాజు ఇన్‌చార్జ్ పంచాయితీ కార్యదర్శి (ఎఫ్ఏసి) హిదయతుల్లాను కోరారు. కక్కలపల్లి కాలనీ పంచాయితీ ఇన్‌చార్జ్ కార్యదర్శిగా హిదయతుల్లాను ఎంపిడిఓ వై.పుల్లయ్య నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన ఉత్తర్వుల మేరకు శుక్రవారం ఇన్‌చార్జ్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన హిదయతుల్లాను గ్రామ సర్పంచ్ తేజశ్వణీ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ సుశీలమ్మ ప్రకాష్, టిడిపి నాయకులు భాస్కర్, రంగనాయకులు, పెద్దరాజు